మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

బాలల సంరక్షణ అందరి బాధ్యత

నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

నారాయణపేట టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త : బాలల సంరక్షణ అందరి బాధ్య తయని దేశం భ విష్యత్తు పిల్లలపై ఆధార పడి ఉందని జిల్లా కలెక్టర్ సిక్తాప ట్నాయక్ అ న్నారు. గురువారం బాల సదన్‌లో లైన్స్ క్లబ్ ఆ ధ్వర్యంలో జాతీయ బాల ల దినోత్సవం కార్యక్ర మం ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషమని అన్నారు. నేటి బాలలు రేపటి భావి భారత పౌరులుగా ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో వివిధ రంగాలలో స్థిర పడాలని అన్నారు. భాష.బాలల హక్కుల పట్ల అవగాహన ఉండాలని పిల్లల సంక్షేమం కు బాలల హక్కుల కమిషన్, జువైనల్ సంక్షేమ బోర్డు, మహిళా శిశు సంక్షేమ శాఖలు పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 8 నుండి 14 వరకు నిర్వహించిన కోకో పోటీలలో గెలుపొందిన బాలలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, కంపాక్స్ వస్తువులతో కూడిన కిట్ లను పిల్లలకు కలెక్టర్ ద్వారా అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాంధే అనసూయ, మైనారిటీ అధికారి రషీద్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు యాదయ్య, కమలమ్మ, డిసిపిఓ తిరుపత్తయ్య చిల్డ్రన్ హోమ్ ఇంచార్జి నిహారిక, ఆనంద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు సరికాదు

వనపర్తి ప్రతినిధి నవంబరు 14 ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేయడం సరికాదని వనపర్తి జిల్లా లో ఉద్యోగ సంఘాల నేతలు అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారులపై దుద్యాల మండ లం లగచర్లలో జరిగిన దాడిని ముక్తకంఠంతో ఖండించా రు. గురువారం వనపర్తి జిల్లా ఐ.డి.ఓ.సీ ఆవరణలో రెవె న్యూ, పంచాయతీ రాజ్ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం, దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. నిరసనలో జిల్లా శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న ఉద్యోగస్తులు

చదువుతో పాటు ఆరోగ్యం, స్కిల్స్ పెంపొందించుకోవాలి

- బాలల హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి
- బాలల సమస్యలపై 1098కు ఫిర్యాదు చేయాలి
- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సూచన
- కలెక్టరేట్లో ఘనంగా బాలల దినోత్సవం

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 14 ప్రభాతవార్త : చదువుతో పాటు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి అన్ని విషయాలపై విజ్ఞాన సముపార్జన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో మహిళా, శిశు, దివ్యాంగుల వయో వృద్ధులు శాఖ అధ్వర్యంలో గురువారం జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషమని అన్నారు. పిల్లలు పాఠశాలలో పాఠ్య పుస్తకాలతో పాటు మన చుట్టూ ప్రపంచంలో జరుగుతున్న శాస్త్ర, సాంకేతిక, సమకాలీన అంశాలపై విజ్ఞాన సముపార్జన కు ఇతర పుస్తకాలను కూడా చదవాలని సూచించారు. పిల్లలు చదువు తో శారీరక ఆరోగ్యం కలిగి ఉండాలంటే యోగా, క్రీడలలో పాల్గొనాలని అన్నారు. నేటి బాలలు రేపటి భావి భారత పౌరులు గా ఉన్నత చదువులు చదువుకొని జీవితం లో వివిధ రంగాలలో స్థిర పడాలని అన్నారు. ఇందుకు. క్రమశిక్షణ కలిగిన జీవన శైలి అలవర్చు కోవాలని, చదువు, ఆరోగ్యం కు ప్రాధాన్యత నిస్తూ తెలుగు భాషతో పాటు, ఆంగ్లం, హిందీ భాషలు నేర్చుకోవాలని, లైఫ్ స్కిల్స్ , కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని అన్నారు. బాలల హక్కుల పట్ల అవగాహన ఉండాలని పిల్లల సంక్షేమం కు బాలల హక్కుల కమిషన్, జువైనల్ సంక్షేమ బోర్డు, మహిళా శిశు సంక్షేమ శాఖలు పని చేస్తున్నట్లు తెలిపారు . బాలలు ఎటువంటి సమస్యలు ఎదురైనా చైల్డ్ లైన్ నంబర్ 1098 కు ఫోన్ చేస్తే సమస్య పరిష్కారం చేస్తారని అన్నారు. ఈనెల 8 నుండి 14 వ తేదీ వరకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్ లు అంద చేశారు. ఈ సందర్భంగా బాలలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ముఖ్యంగా రెడ్ క్రాస్ సొసైటీ అనాథ శరణాలయం సన్నిధి విద్యార్థినీ, విద్యార్థులు లయ బద్ధంగా యోగా విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. హరి ప్రసాద్ చేసిన మ్యాజిక్ షో, బొమ్మతో మాట్లాడించడం పిల్లలు కు వినోదం సంతోషం కలిగించాయి.

ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ ద్వారా పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, కంపాక్స్ బాక్స్ పది వస్తువులతో కూడిన 300 కిట్ లను పిల్లలకు కలెక్టర్ ద్వారా అందచేశారు. ఈ సమావేశం లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ నయుముద్దీన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబెర్స్ , జువెనైల్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ గ్రెస్సి , రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు జగపతి రావు, జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం ,బి.సి.సంక్షేమ అధికారిణి ఇందిర, డి.పి.ఆర్. ఓ శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఇస్రా, సర్వ శిక్షణా అభియాన్ దిలీపీ బాలు యాదవ్ పాల్గొన్నారు.

నృత్య కళాకారిణికి బహుమానం అందజేస్తున్న కలెక్టర్

చిన్నారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

ధైర్యసాహసాలకు మారుపేరు పరదేశీనాయుడు

- ఆయన క్రమశిక్షణ స్ఫూర్తిదాయకం - ఎస్పీ జానకీధరావత్

- స్వర్గీయ పరదేశీనాయుడికి ఘన నివాళి

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 14, ప్రభాతవార్త: పరదేశి నాయుడు విధి నిర్వహణలో తన ప్రాణా లను అర్పించిన క్రమశిక్ష ణ, ధైర్యసాహసాలకు మారుపేరైన పోలీసు అధి కారి అని ఎస్పీ జానకీ అ న్నారు. పరదేశి నాయు డు వర్ధంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాల యంలో జిల్లా ఎస్పీ డి. జానకి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భగా ఎస్పీ మాట్లాడుతూ పరదేశి నాయుడు పోలీసు కుటుంబాలకే గర్వకారణం. విధి నిర్వహణలో ఆయన చూపిన ధైర్యం ప్రతి పోలీసుకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన త్యాగాలను గౌరవించి సమాజంలో శాంతి స్థాపనలో తమ పాత్రను పోషిం చాలన్నారు. పరదేశి నాయుడుతోపాటు అమరులైన సిబ్బంది వారి త్యాగాలకు గౌరవ సూచకంగా ప్రత్యేక పుష్పాంజలి ఘటించి మౌనం పాటించారు. సమాజంలో శాంతి, భద్రతను కాపాడటంలో పోలీసు అధికారుల పాత్ర, కష్టసాధ్యమైన బాధ్యతలను గుర్తు చేసుకున్నారు. ప్రజలకు పోలీసుల త్యాగాలను గుర్తుచేసి, పోలీసులపై గౌరవ భావం పెంచే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలోని పరదేశి నాయుడు విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, సురేష్ కుమార్, సుదర్శన్, రమణా రెడ్డి, రుక్మిణి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎస్పీ జానకీ, ఏఎస్పీ, పోలీస్ అధికారులు

చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఇటిక్యాల నవంబర్ 14 ప్రభాతవార్త: అలంపూర్ నియోజకవర్గంలోని ఇటిక్యాల, ఎర్రవల్లి, ఐజ మండలాల కు సంబంధించి 319 మంది మహిళ లబ్ధిదా రులకు గురువారం అలం పూర్ చౌరస్తాలోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయం లో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు బి ఆర్.ఎస్ పార్టీ నాయకులు స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను స్వయంగా ఆయన పంపిణీ చేశారు. ఇటిక్యాల మండలానికి 24, ఎర్రవల్లి మండలానికి 19, ఐజ మండలం మున్సిపాలిటీ లోని 276 మంది మహిళ లబ్ధిదారులకు రూ.3 కోట్ల 19 లక్షల 37 వేల చెక్కులను ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా మహిళలు అందుకున్నారు. అలాగే ఐజ, ఇటిక్యాల మండలాలకు చెందిన 56 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే విజయుడు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్‌లు నరేందర్, నరేష్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, ఆర్ ఐ బీమ్‌సేన్ రావు, శంషిర్, జూనియర్ అసిస్టెంట్లు, శోభరాణి, అలీభాష, మండలాల బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెక్కులను పంపిణీ చేస్తున్న అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు

పూర్తి బిల్లులు త్వరతగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవాలి:కలెక్టర్

వనపర్తి ప్రతినిధి నవంబరు 13 ప్రభాతవార్త : అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్ర మంలో భాగంగా ప్రభుత్వ బడుల్లో పూర్తి చేసిన పనులకు సంబంధించి పూర్తి బిల్లులు త్వరతగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీ రాజ్ శాఖ, ఈడబ్ల్యూఐడీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రా లకు సంబంధించి ఇప్పటికే మంజూరు అయిన వాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈడబ్ల్యూఐడీసీ శాఖకు కేటాయించిన 19 అంగన్వాడీ మరుగుదొడ్ల పనులు ఇప్పటికీ ప్రారంభనికి నోచుకోకపోవడానికి కారణమెంటని ప్రశ్నించారు. రోడ్ల మరమ్మత్తుల విషయంలో అలసత్వం వహించరాదని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ బడుల్లో పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు త్వరతగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, ఈడబ్ల్యూఐడీసీ డిఈ, ప్రణాళికా అధికారి భూపాల్ రెడ్డి, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఐడీసీ అధికారులతో సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఎన్యూమరేటర్లను పర్యవేక్షించాల్సిన బాధ్యత సూపర్వైజర్లదే..

సమగ్ర ఇంటింటి సర్వేలో సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లను పర్యవేక్షించాల్సిన బాధ్యత సూపర్వైజర్లదేనని, ప్రతి సూపర్వైజర్ పది సర్వే ఫారంలు తప్పకుండా వెరిఫై చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో సమగ్ర ఇంటింటి సర్వే అంశంపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి తహసీల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లను పర్యవేక్షించాల్సిన బాధ్యత సూపర్వైజర్ల దే అన్నారు. ప్రతి సూపర్వైజర్ ప్రతిరోజు 10 సర్వే ఫారం లు వెరిఫై చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఫారం పై సూపర్వైజర్ వెరిఫై చేసినట్లుగా సంతకం ఉండాలన్నారు. సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు తప్పులు చేయకుండా, ప్రతి ఒక్క ప్రశ్నకు కరెక్ట్ గా పూరించేలా సూపర్వైజర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. కొత్త కాలనీలు ఏవైనా ఉంటే వాటికి కూడా ఎన్యుమరేటర్ బ్లాక్ నెంబర్ ఇచ్చి అక్కడ కూడా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య, ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 3 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించాలి

- టీజీపీఎస్సీ ప్రతిపాదించిన ప్రతి సూచన తూ.చ. తప్పకుండా పాటించాలి
- 33 పరీక్షా కేంద్రాల్లో 9,478 మందికి పరీక్ష నిర్వహణ
- అభ్యర్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి
- అభ్యర్థులు ఒరిజినల్ ఐడీలతో పరీక్ష కేంద్రంకు రావాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 14 ప్రభాతవార్త: గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దేవసహాయం, రీజినల్ కోఆర్డినేటర్ మధుసూదన్ శర్మ, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, స్పెషల్ అబ్జర్వర్ నాగార్జునరెడ్డి లతో కలిసి జిల్లాలో నవంబర్ 17, 18న నిర్వహించు గ్రూప్-3 పరీక్ష సన్నద్ధతపై డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, చీఫ్ సూపరిండెంట్స్, అబ్జర్వర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో పరీక్షకు హాజరయ్యే ప్రతి అభ్యర్థి ప్రశాంతంగా నిబంధనల ప్రకారం పరీక్ష రాసేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 17,18న టిజీపిఎస్సి ద్వారా నిర్వహించే గ్రూప్-3 పరీక్షకు జిల్లాలో టిజీపిఎస్సి నియమ, నిబంధనల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి అభ్యర్థులు సజావుగా పరీక్షలు వ్రాసే విధంగా చూడాలని, ఇందుకు గాను అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 9,478 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, ఇందుకు గాను 33 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తేది 17.11.2024 న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం12.30గంటల వరకు పేపర్1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష(పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు), సాయంత్రం 3.00 గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్ 2 హిస్టరీ, పాలిటి అండ్ సొసైటీ (పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారు) తేది 18.11.2024 న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు పేపర్ 3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్ష(పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు) అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రం గేటు మూసినా తర్వాత ఎవరిని లోపలికి అనుమతించబడదని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలను పోలీసుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూం నుండి టిజీపిఎస్సి నిబంధనలు పాటిస్తూ తరలించాలని అధికారులను ఆదేశించారు. టిజీపిఎస్సి గైడ్‌లైన్స్ ను ప్రతి ఒక్కరూ చదివి, నిబంధనలు పాటించాలని, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్‌లు పరీక్షా కేంద్రాలను ముందస్తుగా సందర్శించి త్రాగునీటి, విద్యుత్, సీటింగ్, సి.సి. కెమెరాల ఏర్పాటును, ఇతర మౌళిక వసతులను సరిచూసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పరీక్ష రోజు పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్‌లను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో ఒక ఆశ, ఒక ఏ.ఎన్.ఎం. లను ఉంచాలని, పోలీస్ బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులు వెళ్ళే ముందు క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు. గ్రూప్-3 పరీక్ష నిర్వహణ అత్యంత పటిష్టంగా జరగాలని, చిన్న తప్పుకు కూడా ఆస్కారం ఉండవద్దని జిల్లా కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులను చెక్ చేసేందుకు పురుషులకు, మహిళలకు ప్రత్యేకంగా సిబ్బంది ఉండాలని తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ తో పాటు తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఒరిజినల్ తీసుకొని రావాలని తెలియజేశారు. పరీక్ష ప్రారంభానికి ముందే ఇన్విజిలేటర్లు ప్రతి అభ్యర్థి తమకు కేటాయించిన సీటులో కూర్చున్నారో లేదో చెక్ చేసుకోవాలని, ప్రతి అభ్యర్థికి నిర్దేశించిన జవాబు పత్రం, ప్రశ్నాపత్రం అందజేయాలని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులు, రూట్ అధికారులకు పరీక్ష రోజు చేయవలసిన విధి, విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. పరీక్షా కేంద్రాల్లో సీటింగ్, రూమ్ వారీగా అభ్యర్థుల కేటాయింపు, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు తదితర అంశాలు పకడ్బందీగా జరగాలని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి:ఎస్పి

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 14, ప్రభాతవార్త: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎస్పీ డి. జానకి సందర్శించా రు. గురువారం మహబూబ్‌నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ గ్రామం లోని ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్శనలో ఆమె రైతులతో మాట్లాడి, కొనుగోలు ప్రక్రియ, సౌకర్యాలు, మరియు రైతులకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ పంటలను సులభంగా విక్రయించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని సూచించారు. రోడ్లపై ధాన్యం పోసి వాహనదారులకు ఇబ్బందులు కలుగజేయవద్దని సూచించారు. రోడ్లపై రాళ్లు ఉంచి అలాగే మర్చిపోవడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకున్నాయని రైతులు గమనించి సహకరించాలని సూచించారు. ఆమెవెంట డీఎస్పీ వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ గాంధీనాయక్, ఎస్ఐ పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎస్పీ జానకీ

టెండర్లు పూర్తికాగానే పనులు ప్రారంభిస్తాం

ఘాట్ రోడ్డు స్థలాన్ని పరిశీలన.. శ్రీ కురుమన్న స్వామిని దర్శించుకున్న ఈ ఎన్ సి చీఫ్ సెక్రటరీ

చిన్న చింతకుంట, నవంబర్ 14 ప్రభాతవార్త: పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండ పైకి ఎలివేటెడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్డు నిర్మాణా నికి రాష్ట్ర ప్రభుత్వం 110 కోట్లు మంజూరు చేయడం.ఘాట్ రోడ్డు నిర్మాణానికి గాను ఈ నెల 10న సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయడం తెలి సిందే.. గురువారం ఆర్ అండ్ బి ఈ ఎన్ సి చీఫ్ సెక్రటరీ మోహన్ నాయక్ ఘాట్ రోడ్డు స్థలాన్ని పరిశీలించారు.ఘాట్ రోడ్డు నిర్మాణం సంబంధించిన గూగుల్ మ్యాప్ ఆధారంగా కొండ దిగువన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘాట్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. గుట్ట పై గల రాళ్లను తొలగించకుండానే పిల్లర్ల ద్వారా కొండపైకి వంతెన నిర్మాణం చేపడతామని ఆయన తెలిపారు.కొండపైకి వెళ్లేందుకు 9 మీటర్లతో డబుల్ రోడ్డు వేస్తామన్నారు. కొండపై వాహనాల నిలిపేందుకు ఫ్లాట్ ఫామ్ స్థలాన్ని పరిశీలించామన్నారు.ఘాట్ రోడ్డు నిర్మాణంలో భాగంగా పిల్లర్లతో చేపట్టే వంతెన కింద భక్తులకు విడిది గదులను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామన్నారు.ఈ ఎలివేటెడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్డు నిర్మాణంతో దేవస్థానానికి భక్తుల రాక పెరుగుతుందన్నారు.భవిష్యత్తులో జాతర మైదానంలో మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు.అంతకుముందు చీఫ్ సెక్రటరీ మోహన్ నాయక్ దంపతులు కొండపైకి చేరుకోగాని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అక్కడి నుంచి మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారి ప్రధానాలయం కు చేరుకున్నారు.అక్కడ చీఫ్ సెక్రటరీ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.స్వామివారి ప్రధానాలయంలో ఈఎన్సీ చీఫ్ సెక్రటరీ దంపతులకు శాలువా, పూలమాలలతో సత్కరించారు.ఆలయ విశిష్టతను వివరించారు. వీరి వెంట దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, పాలకమండలి సభ్యులు భాస్కరాచారి, ఉంద్యాల శేఖర్, శ్రీధర్ రెడ్డి, రాములు, మాజీ దేవస్థాన చైర్మన్ ప్రతాపరెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారు.

ఘాట్ రోడ్డు నిర్మాణానికి గూగుల్ మ్యాప్‌తో పరిశీలిస్తున్న చీఫ్ సెక్రెటరీ

నేటి పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలి

గద్వాల, నవంబరు14 ప్రభాతవార్త: నేటి పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని బాల సదనంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవితో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషమని అన్నారు. అన్ని సామాజిక వర్గాల పిల్లలందరికీ సమాన విద్య అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు.పిల్లల అభ్యాసం, వారి సమగ్ర అభివృద్ధికి బాల సధాన్ మంచి గుణాత్మక విద్యతో పాటు, వివిధ కార్యక్రమాలు అందిస్తోందని తెలిపారు. పిల్లలకు పౌష్టికాహారం, వ్యక్తిగత శ్రద్ధ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచుతూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. ఖగఇవాళ్టి పిల్లలు రేపటి పౌరులు" అని పేర్కొంటూ, పిల్లలు బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి మాట్లాడుతూ, పిల్లలు బాగా చదువుకొని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ చిల్డ్రన్స్ హోమ్ మీకు భద్రతగా, సుర

రోడ్లపై వరికుప్పలు వద్దు

- భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్

భూత్పూర్,నవంబరు 14,ప్రభాతవార్త : భూత్పూర్ మండలంలోని కొన్ని గ్రామాల్లో రైతులు వరి ధాన్యాన్ని రోడ్లపై వేసి కుప్పలు కుప్పలుగా పోస్తున్నారని,దీని వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారమున్నందున రైతులు రోడ్లపై వరి కుప్పల్ని ఎట్టి పరిస్థితుల్లో వేయ రాదని భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ గురువారం రైతులకు సూచించారు.కొందరు రైతులు జాతీయ రహదారిని సైతం వదల కుండా వరి కుప్పలు పోస్తున్నారని,ఇది ప్రమాదాలకు హేతువులని పేర్కొన్నారు.రోడ్లపై వరి ధాన్యపు కుప్పలు వేయడం వల్ల రాత్రి వేళల్లో వేగంగా వెళ్లే వాహనాలతో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నందున రైతులు వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టడం,కుప్పలుగా పోయడం వంటి చర్యలు మానుకోవాలని,లేని పక్షంలో వారిపై కేసులు నమోదు చేయాల్సి వస్తుందని ఎస్సై హెచ్చరించారు.

క్రీడాకారులను సన్మానించిన మున్సిపల్ చైర్మన్

ఆత్మకూరు నవంబరు 14 ప్రభాతవార్త : జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రోజు ఆత్మకూరు పట్టణం లోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ క్రీడాకారులు సన్మానించారు. ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తు న్న విద్యార్థినిలు గ్రామస్థాయి నుం డి వాలీబాల్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ క్రీడాకారులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ బాలబా లికలు విద్యలోనే కాకుండా క్రీడల్లో రాణించి మాతృభూమికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె సూచించారు ఆత్మకూరు మున్సిపల్ పలకవర్గమా ఆధ్వర్యంలో పట్టణంలోని జాతర మైదానంలో ఏర్పాటు చేసినటువంటి క్రీడా ప్రాంగణాన్ని బాలబాలికలు ఉపయోగించుకుని క్రీడల్లో రాణించేందుకు తమ వంతు ప్రయత్నాలు కొనసాగించాలని అందుకుగాను మున్సిపల్ పలకవర్గం తరపున సంపూర్ణ సహాయ సహకారాలు అందించినట్లుగా ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్

ఈనెల 18న తెలంగాణ డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్ పర్యటన

జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి

వనపర్తి ప్రతినిధి నవంబరు 14 ప్రభాతవార్త :మహబూబ్‌నగర్ జిల్లా ఐడీఓసీలో ఈనెల 18 సోమవారం ఉదయం 10:30 నిమిషాలకు తెలంగాణ డెడికేటెడ్ బిసి కమిషన్ చైర్మన్ బి వెంకటేశ్వరరావు ఐఏఎస్ (రిటైర్డ్) బృందం నేతృత్వంలో సమావేశం ఉంటుందని వనపర్తి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు తెలంగాణ డెడికేటెడ్ బీసీ కమిషన్ బృందం సభ్యులకు నమోదిత లేదా నమోదు కాని అసోసియేషన్ సంఘాల ప్రజాప్రతినిధులు వారికి అవసరమైన రిజర్వేషన్, దామాషాను, వాదనలను, ఆవక్షేపణలు, సలహాలు, అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. బీసీలకు స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్లను, దామాషాను క్షేత్రస్థాయిలో స్వయంగా తెలుసుకునేందుకు తెలంగాణ డెడికేటెడ్ బిసి కమిషన్ బృందం పర్యటిస్తున్నట్లు ఆయన తెలిపారు. వనపర్తి జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు ప్రజా ప్రతినిధులు, ఆసక్తి ఉన్నవారు తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా తెలంగాణ డెడికేటెడ్ బీసీ కమిషన్ బృందానికి తెలియజేయవచ్చునన్నారు.

జిల్లాలో మీ సేవా కేంద్రాలు అంకిత భావంతో పని చేయాలి : ఈడిఎం

గద్వాల, నవంబరు 14 ప్రభాతవార్త :జిల్లాలో మీ సేవ కేంద్రాలు అంకితభావంతో పనిచేయాలని ఈడిఎం శివ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మీ సేవ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో మీ సేవ నిర్వాహకులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలన్నారు. మీ సేవలో కొత్త సర్వీసులు వాటి ప్రాధాన్యత పై ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. ప్రతి మీ సేవ కేంద్రంలో ఆధార్ యు సి ఎల్ ఏర్పాటు చేసేందుకు ఈ.ఎన్.డి. కి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. అలాగే సదరం, ధరణి, బ్యాంకింగ్, నాన్ అగ్రికల్చర్ లాంటి అన్ని రకాల సేవలను ప్రజలకు అందించే విధంగా మీ సేవలో చేర్చే అంశాన్ని ఉన్నతాధికారులకు పంపానున్నట్లు తెలిపారు. మీసేవ కేంద్రాలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అందరూ మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రాల నిర్వాహకులతో సమావేశమైన ఈడిఎం శివ

ఏబీవీపీ ఆధ్వర్యంలో ఖోఖో పోటీలు

ధన్వాడ నవంబర్ 14 ప్రభాతవార్త : బాలల దినోత్సవం సందర్భంగా నేడు అఖిలభారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఖోఖో పోటీలు నిర్వహించారు ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా పరిషత్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం బాలికలు ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ ద్వితీయ బహుమతి బాలురు మాడల్ స్కూల్ ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ ద్వితీయ బహుమతి గెలుపొందారు ఈ కార్యక్రమానికి రిటైర్డ్ హెచ్ఎం రమేష్, ధన్వాడ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నర్సిములు, పిటి ఆంజనేయులు, పి. రామచంద్రయ్య, జట్రం గోవర్ధన్ గౌడ్, మల్లయ్య మఖం సురేందర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, లక్ష్మి డయాగ్నొస్టిక్ వారి ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు ఏబీవిపి మండల్ నాయకులు మాదారం రవికుమార్ గౌడ్ బాల్ రాజు నవీన్ ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు .

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

శాస్త్రీయ పద్ధతులను పాటించాలి

బిజినేపల్లి నవంబరు 14 ప్రభాతవార్త: రైతన్నలు శాస్త్రీయ పద్ధతులను పాటించి వేరుశనగలో అధిక దిగుబడును ఆశించాలని పాలెం వ్యవసాయ పరిశోధన స్థానం సహా పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం వెంకటయ్య సూచించారు. వేరుశనగ పంట సాగు చేసే రైతులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ ఎం. వెంకటయ్య మాట్లాడుతూ పంట సాగు చేసే రైతాంగం విత్తన కొనుగోలు నుండి పంట కోత వరకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. వేరుశెనగ పంట సాగులో అధిక దిగుబడులను ఇచ్చే రకాలను ఎంచుకోవాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారుల సలహాలు సూచనలను పాటించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ పల సాయం పొందాలని సూచించారు. వేరుశనగ పంట సాగు విధానం, పంట సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు ఎరువులు పోషకాల యాజమాన్యం పై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వి రాంరెడ్డి, డా. శ్రీధర్, డా.కే స్రవంతి, డా.ఎస్.నళిని, డాక్టర్ ఎం. శంకర్ డా.వీ దివ్యరని రైతులు పాల్గొన్నారు.

రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ వెంకటయ్య

ఘనంగా రాధ కార్తీక దామోదర కల్యాణ మహోత్సవం

దేవరకద్ర,నవంబరు 14 ప్రభాతవార్త : దేవరకద్రలోని కల్వ నరేష్ కుమార్ ఇంట్లో గురువారం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని రాధ కార్తీక దామోదర కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం రాధ కార్తీక దామోదర కళ్యాణ మహోత్సవాన్ని నరేష్ కుమార్ ఇంట్లో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగానే ఈఏడాది కూడా ఈ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు భక్తులు పాల్గొనారు.

గోవిందా.. కురుమూర్తి వాస గోవిందా

జాతర మైదానంలో యాత్రికుల సందడి

చిన్నచింతకుంట, నవంబర్ 14 ప్రభాతవార్త : తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడి ప్రతిరూపమైన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు జిల్లా నలుమూల నుంచే కాకుండా పట్టణ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు క్యూలైన్లలో నిలుచుని స్వామిని దర్శించుకున్నారు.భక్తుల గోవింద నామస్మరణతో శ్రీ కురుమూర్తి స్వామి క్షేత్రం పులకరించింది.స్వామివారికి కొత్త మట్టి కుండ లో పచ్చిపులుసు పరమాన్నంతో నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.కొండ దిగువన జాతర మైదానంలో యాత్రికులతో సందడిగా మారింది.జాతరలోని మిఠాయి, ఫ్యాన్సీ, చిన్నపిల్లల ఆట వస్తువుల, రంగుల రాట్నాల, మట్టి గాజుల దుకాణాలలో యాత్రికుల కొనుగోళ్లతో సందడిగా మారాయి. స్వామివారికి మొక్కలు చెల్లించుకున్న అనంతరం యాత్రికులు కాల్చిన మాంసాన్ని ఇష్టంతో తినడం ఇక్కడి ప్రత్యేకత. అధికారుల ఆదేశాలు పట్టించుకోలే.. శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించిన..జాతరలో వెలసిన దుకాణదారులు చెత్త కుండి ఏర్పాటు చేసుకోవాలన్న అధికారుల ఆదేశాలు దుకాణదారులు పట్టించుకోలేదు.వివిధ దుకాణదారులు చెత్తను ఇష్టానుసారంగా బయట పారేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా దుకాణదారులు తమ దుకాణం ముందు చెత్తకుండీని ఏర్పాటు చేసుకొని పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని భక్తులు తెలుపుతున్నారు.

శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

స్వామివారి పాదుకలను తాకి పునీతులౌతున్న భక్తులు

భవన నిర్మాణాలకు అన్ని ఇంజనీరింగ్ శాఖలు కార్మిక శాఖలో

తమ పేర్లు నమోదు చేసుకోవాలి : కలెక్టర్

గద్వాల, నవంబరు 14 ప్రభాతవార్త : భవన నిర్మాణాలకు సంబంధిత అన్ని ఇంజినీరింగ్ శాఖలు తమ పేర్లను కార్మిక శాఖలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు భవన, ఇతర నిర్మాణరంగ కార్మికుల సంక్షేమంపై జిల్లా స్థాయి అధికారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవన నిర్మాణాలకు సంబంధించి అన్ని ఇంజినీరింగ్ శాఖలు కార్మికశాఖలో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. కార్మిక చట్టం ప్రకారం భవన,ఇతర నిర్మాణాలు జరుగుతున్నప్పుడు వాటి నిర్మాణానికి అయ్యే వ్యయం విలువలో ఒక శాతం సెస్ వసూలు చేసి కార్మిక శాఖకు చెల్లించాలని సూచించారు. నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే అధికారులు ఒక శాతం లేబర్ సెస్ వసూలు చేసి కార్మిక సంక్షేమ బోర్డుకు జమ చేయాలని ఆదేశించారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడు కార్మిక శాఖలో 110 రూపాయలు చెల్లించి తమ పేరు నమోదు చేసుకుంటే అనేక ప్రయోజనాలు పొందే అవకాశం ఉందన్నారు. జిల్లా అధికారులు వారి వారి శాఖల్లో నిర్మాణ పనులు జరిగినప్పుడు పని ప్రదేశాలను పరిశీలించి, కార్మికులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సహాయ కార్మిక కమిషనర్ మహేష్ కుమార్,డి.పి.ఓ శ్యామ్ సుందర్, జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ, ఆర్.బి ఈ.ఈ ప్రగతి,టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ,అన్ని ఇంజినీరింగ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ సంతోష్,పాల్గొన్న జిల్లా అధికారులు

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మరో ప్రమాదంలో కోమాలోకి వెళ్లిన వ్యక్తి

కొత్తకోట నవంబరు 14 ప్రభాతవార్త : బైక్ పై వెళ్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొని వేరు వేరు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. మరొకరు కోమాలో ఉన్న సంఘటన కొత్తకోట మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆమడబాకుల గ్రామానికి చెందిన శివ కుమార్ అత్తగారి ఊరైనా పామాపురం గ్రామానికి బుధవారం రాత్రి మోటార్ సైకిల్ పై బయలుదేరాడు. మమ్మలపల్లి గ్రామ సమీపంలోకి రాగానే హైదరాబాద్ నుండి కర్నూల్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం వెనక నుండి మోటార్ సైకిల్ ను బలంగా ఢీకొట్టింది. బైక్ పై ఉన్న శివ కుమార్ అక్కడిక్కడే మృతి చెందారు. రాత్రి కావడం పట్ల ఎవరు గుర్తించకపోవడం వాహనాలు మృదదేహంపై వెళ్లగా శరీర భాగాలు గుర్తించలేనంతగా చితికిపోయాయి. మృతినికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని మరొకరు కోమాలోకి .. కొత్తకోటలో సెల్ ఫోన్ రిపేర్ చేయించుకొని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా వెనక నుండి గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు కోమాలోకి వెళ్లిన సంఘటన కొత్తకోట బైపాస్ దగ్గర జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం కనిమెట్ట గ్రామానికిచెందిన నరుకుల బాలరాజు సెల్ బాగాలేదని కొత్తకోటకు వచ్చి రిపేర్ చేయించుకొని మోటార్ సైకిల్ పై తిరిగి కనిమెట్టకు బయలుదేరాడు. కొత్తకోట బైపాస్ శివాజీ విగ్రహం సమీపంలో వెళ్తుండగా కర్నూల్‌నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం వెనక నుండి బలంగా ఢీకొట్టింది. మోటార్ సైకిల్ పై ఉన్న బాలరాజు తలకు తీవ్ర గాయాలు కాగా వెంటనే 108 సాయంతో వనపర్తి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు తీసుకెళ్లారు. తలకు బలంగా గాయం కావడంతో కోమాలోకి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్రమ నిర్బంధాలతో అరుణమ్మను ఆపలేరు

మక్తల్, నవంబర్ 14 ప్రభాతవార్త : సిఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ పరిధిలోని దుద్యాల మండలం లగచెర్ల లో ఫార్మా కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం నడుస్తుంటే, అక్కడి రైతులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపడం దుర్మార్గమైన చర్య అని దీన్ని ప్రశ్నించేందుకు వెళ్తున్న స్థానిక ఎంపి డికె అరుణమ్మను నియోజకవర్గంలోకి వెళ్లకుండా నిర్బంధించడం సిగ్గుచేటని, అక్రమ నిర్బంధాలతో ఎంపి అరుణమ్మను ఆపలేరని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా టి.లక్ష్మికాంత్ రెడ్డి అన్నారు. మక్తల్ పట్టణంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలో గిరిజన రైతుల వ్యవసాయ భూములను సిఎం రేవంత్ రెడ్డి తన బంధువులకు కట్టబెట్టేందుకు గాను ఫార్మా కంపెనీ పేరిట డ్రామా చేస్తున్నారన్నారు. గత 6 నెలలుగా అక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నడుస్తుంటే ఏమాత్రం స్పందించని ప్రభుత్వం ఇప్పుడు అమాయక రైతులు, ప్రజలపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపడం అన్యాయం అన్నారు. ఒక ఎంపి గా డికె అరుణమ్మ తన సొంత నియోజకవర్గంలో పర్యటించకుండా అడ్డుకోవడం ముమ్మాటికీ తప్పే అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలు ఎదురైనా కూడా ప్రజలకు అన్యాయం జరిగితే అరుణమ్మ ఏమాత్రం సహించదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫార్మా కంపెనీకి విలువైన భూములు ఇవ్వకుండా రైతులకు మేలు జరిగే విధంగా చూడాలన్నారు. లేని పక్షంలో ప్రభుత్వంపై బిజెపి ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో నాయకులు కర్ని స్వామి, జి.బలరాం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ప్రసన్న బలరాం రెడ్డి, జయనంద్ రెడ్డి, రామ్ మాధవ్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా టి.లక్ష్మికాంత్ రెడ్డి

నేటి బాలల చేతిలోనే రేపటి దేశ భవిష్యత్

జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్ర శేఖర్.. లక్ష్మిపపల్లిలో అట్టహాసంగా బాలల దినోత్సవ వేడుకలు

దేవరకద్ర, నవంబరు 14 ప్రభాతవార్త: నేటి బాలల చేతిలోనే రేపటి దేశ భవిత దాగి ఉందని జూనియర్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్ర శేఖర్ అన్నారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలలో జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో గురువారం బాలల దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నెహ్రూ చిత్ర పటానికి హెచ్ ఎం లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూల మాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ ఎం ఎస్.కల్పన అధ్యక్షతన జరిగిన సమావేశంలో జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్ర శేఖర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి నిజమైన శక్తి రూపాలని అన్నారు. పిల్లలంటే పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు ఎంతో ప్రేమ అని అందుకే పిల్లలంతా ఆయనను చాచా నెహ్రూ అని పిలిచే వారని అన్నారు. ఆయన జన్మ దినం సందర్భంగా ప్రతి ఏడాది నవంబర్ 14న బాలల దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులనే విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తెరిగి బాగా చదువుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం కె కె శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం కల్పన, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సుజాత, శంకర్, కమల్ రాజ్, మదన్ మోహన్, వెంకట్రాములు , తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌లాల్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

పూర్తి పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు జరపాలి

బిజినేపల్లి నవంబరు 14 ప్రభాతవార్త : ధాన్యం కొనుగోలు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని డి ఆర్ డి ఓ చిన్న ఓబులేసు సూచించారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మంగనూరు లట్టుపల్లి గ్రామా ల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలిం చారు. డిఆర్డిఓ ఓబులేసు మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలకు తీసు కువచ్చే వరి ధాన్యం తేమశాతం 14 ఉండేలా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు ధాన్యం వివరాలను ట్యాబ్ లో ఎంట్రీ చేయాలని వరి అమ్మిన రైతులకు 24 గంటల్లో ధాన్యం డబ్బులు వారి ఖాతాల్లో పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని ఏ మిల్లుకు కేటాయిస్తే వరి ధాన్యాన్ని వారికి అప్పజెప్పాలని పలు సూచనలను చేశారు కార్యక్రమంలో డిపిఎం శ్రీనివాస్ మహిళా సంఘం అధ్యక్షురాలు నిర్మల వివో ఏ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

తేమ శాతాన్ని పరిశీలిస్తున్న అధికారి

మహారాష్ట్ర ఎన్నికల్లో దేవరకద్ర ఎమ్మెల్యే ప్రచారం

మహారాష్ట్ర కాంగ్రెస్ అభ్యర్థితోపాటు దేవరకద్ర ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దేవరకద్ర,నవంబరు14 ప్రభాతవార్త:మహారాష్ట్రలో జరుగుతున్న ఎన్నికలలో భాగంగా గత రెండు రోజులుగా అక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అస్లాం షేక్ తరపున దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రచారం నిర్వహిస్తున్నారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఎంపీ తిరుమలవన్ తో కలిసి తమిళ సంఘాలు ఏర్పాటు చేసిన సమావేశంలో కూడా దేవరకద్ర ఎమ్మెల్యే పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

మల్లికా పాలీ క్లినిక్ సెంటర్లో చిన్నపిల్లల ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

మక్తల్ టౌన్ నవంబర్ 14 ప్రభాతవార్త: మక్తల్ పట్టణంలో భారత తొలి ప్రధాని జవహల్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని మల్లిక పాలె క్లినిక్ సెంటర్లో డాక్టర్ శరత్‌చంద్ర చిన్నపిల్లలకు ఉచిత వైద్యం నిర్వహించడం జరిగింది. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పాలి క్లినిక్ సెంటర్లో దాదాపుగా చిన్న పిల్లలందరికీ ఉచిత వైద్య సదుపాయం కల్పించడం జరిగింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన చిన్న పిల్లలకు ఉచిత వైద్య సేవలు డాక్టర్ శరత్‌చంద్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీరాం , శరత్ చంద్ర పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

భక్తిశ్రద్ధలతో చెన్నకేశవ స్వామి పూజలు

చెన్నకేశవ స్వామి ఆలయంలో భక్తుల పూజలు

బిజినపల్లి నవంబరు 14 ప్రభాతవార్త : నంది వడ్డేమాన్ గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో కార్తీకమాస పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక మాసంలో భాగంగా నిత్యం భక్తులు దీపారాధన అర్చనలు,హనుమంతునికి ఆకు పూజ, స్వామివారికి ఆశీర్వాహన సేవ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తి కార్యక్రమాలతో నంది వడ్డేమాన్ గ్రామం భక్తి పరవశంలో మునిగి తేలుతుంది ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి , అర్చకులు కేశవాచార్యులు లక్ష్మీకాంత్ , భక్తులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని ఆర్మీ జవాన్ ఆత్మహత్య

బిజినేపల్లి నవంబరు 14 ప్రభాతవార్త: మమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ శివాజీ (28) ఉరివేసుకుని ఆత్మహత్య ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నెల రోజుల క్రితం సెలవుపై సొంత గ్రామానికి వచ్చిన శివాజీ తిరిగి బుధవారం డ్యూటీ చేరాల్సి ఉండగా ఇంటి నుండి బయలుదేరినట్లు తల్లి నీలమ్మ తెలిపింది. డ్యూటీకి వెళ్లిన శివాజీ రాత్రికి ఇంటికి చేరుకుని ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి భార్య వినోద ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే శ్రీనివాస్ తెలిపారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

గద్వాల ,నవంబరు 14 ప్రభాతవార్త : గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు అన్నారు. 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను చైర్మన్ శ్రీనివాసులు గురువారం ప్రారంభించారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు చే సరస్వతి ఫొటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠకులు, విధ్యార్థులు గ్రంథాలయాన్ని అందులోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఈ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాఠకులకు జిల్లా కార్యదర్శి శాం సుందర్ ధన్యవాదములు ధన్యవాదములు తెలిపారు. ఈ వారోత్సవాల నిర్వహణలో సహకరించిన గ్రంథాలయ సిబ

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

పిఎసిఎస్ చైర్మన్ నాయినోళ్ల బాలరాజ్ గౌడ్

బిజినపల్లి నవంబరు 14 ప్రభాతవార్త:వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని పిఎసిఎస్ చైర్మన్ నాయినోళ్ల బాలరాజ్ గౌడ్ అన్నారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో నంది వడ్డేమాన్ , మమ్మాయిపల్లి గ్రామాల్లో వరి కోనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. చైర్మన్ బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని, దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని ఆయన తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బం దులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యే క దృష్టి సారించాలన్నారు. రైతులకు గన్ని సంచుల కొరత, ఇతరత్రా సమస్యలు ఉంటే నేరుగా తనకు ఫోన్ చేయాలని ఆయన కోరారు. ఈ కొనుగోలు కేంద్రాలను రైతుల ప్రయోనం కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఏ వన్ గ్రేడ్ క్వింటాలుకు రూ. 2320, సన్న వడ్లకు రూ. 2820 మద్దతు ధర గా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో రవీందర్ పిఎసిఎస్ డైరెక్టర్ దామోదర్ గౌడ్ మాజీ సర్పంచ్ తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

కుల గణన సర్వేలో అందరూ భాగస్వాములు కావాలి

మాగనూరు,నవంబర్ 14 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని నేడు జరుగుతున్నటువంటి కులగ ణన సర్వే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన కుటుంబ సర్వే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావా లని మాగనూర్ మండల కాంగ్రెస్ నాయకులు వడ్వాట్ మాజీ సర్పంచ్ జి.రవీందర్ పిలుపునిచ్చా రు. మాగనూర్ మండలంలోని వడ్వాట్ గ్రామంలో కొనసాగుతున్న సర్వే కార్యక్రమంలో గురువా రం స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సర్వేలో పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న కుల గణన కుటుంబ సర్వే కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎన్యూ మా రేటర్లకు అందుబాటులో ఉండి సర్వే కార్యక్రమం చేపట్టడంలో ప్రజలకు సహకరించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో ఏన్యూమారేటర్ వెంకటప్ప డాక్టర్ బాలరాజ్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రె స్ పార్టీ యువ నాయకులు బ్యాగరి వెంకటేష్, కోమటి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన జింకకు వైద్య సేవలందించిన అధికారులు

గద్వాల నవంబర్ 14 ప్రభాతవార్త : ప్రమాదానికి గురి అయిన జింకకు గద్వాల ప్రాంతీయ పశు వైద్యశాలలో చికిత్స నిర్వహించినట్లు పశు వైద్యాధికారి ఎస్.పి రంజిత్ కుమార్ తెలిపారు. ఐజ మండలం వద్ద ఒక జింక ప్రమాదానికి గురైందని వెంటనే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు వైద్యం కొరకు దానిని ప్రాంతీయ వైద్యశాల గద్వాలకు సీరియస్ కండిషన్ లో జింకను తీసుకువచ్చారని, జింకపరిస్థితి విషమంగాఉందని గ్రహించిన డాక్టర్ రంజిత్ దానికి ఫ్లూయిడ్ ఎక్కించి మెరుగైన వై ద్యంచేశానని అది కోలుకున్న తర్వాతఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కు అప్పజెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వెటర్నరీ అసిస్టెంట్ తేజస్విని తో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రావి, వేప వృక్షాల కళ్యాణం

పెబ్బేరు నవంబరు 14 ప్రభాతవార్త :పెబ్బేరు పట్టణ కేంద్రంలో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మాత ఆలయంలో రావి(అశ్వత) వేప(నారాయణ) వృక్షాలకు నిర్వహించిన కళ్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. ఆర్యవైశ్యులు బాలరాజు, కవిత, శంకర్, లక్ష్మి దంపపతుల ఆధ్వర్యంలో పవిత్ర కార్తీక శుద్ధ చతుర్దశి అశ్విని నక్షత్రం, ధనుస్సు లగ్నం సందర్భంగా ఆలయ అర్చకులు కిట్టు స్వామి ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహ వాచనం, వివిధ రకాలైన ప్రత్యేక పూజల అనంతరం కళ్యాణ ఘట్టాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు పిండి ప్రమిదలతో దీపాలు వెలిగించారు. అనంతరం ఆలయంలోనే ఉన్న ఉసిరి చెట్టు కింద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం చేసి భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు ఉసిరి చెట్టు కింద వన భోజనాలు చేశారు.

పట్టుబడ్డ వాహనాల వేలం..7.33 లక్షల ఆదాయం

–జిల్లా ఎక్సైజ్ అధికారి గాయత్రి దేవి

కల్వకుర్తి, నవంబరు 14 ప్రభాతవార్త: ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు ఎక్సైజ్ అధికారులు వేలాన్ని నిర్వహించారు. గురు వారం కల్వకుర్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ అధికారి గాయత్రీ దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టుబడిన వేలంలో భాగంగా ప్రభుత్వ ఖజానాకు రూ.7, 33,152 ఆదాయం సమకూరి ంది. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ అధికారి గాయత్రి దేవి మాట్లాడుతూ కల్వకుర్తి ఎక్సైజ్ పరిధిలో పలు కేసుల్లో పట్టుబ డ్డ 24 వాహనాలకు వేలం నిర్వహించారు. పట్టుబడ్డ వాహ నాల్లో ద్విచక్ర, మూడు చక్రాల, నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయని ఆమెను పేర్కొన్నారు. వేలంలో 4 నాలుగు చక్రాల వాహనాలను, 7 ద్విచక్ర వాహనాలను ఆసక్తి గల వారు వేలంలో కొనుగోలు చేశారని అధికారులు పేర్కొన్నారు. వేలం ద్వారా వచ్చిన రూ.7,33,152 ల ప్రభుత్వ ఖజానాకు జమ చేశామని ఆమె పేర్కొన్నారు. ఎక్సైజ్ వేలంలో ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి, ఎస్సై వివేక్, దూద్య,మహేష్, నార్య, మాధవి, జ్యోతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలం నిర్వహిస్తున్న దృశ్యం

రోడ్డు సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన సదస్సు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంవీఐ అధికారి వాసుదేవారావు

పెబ్బేర్ నవంబరు 14 ప్రభాతవార్త : పెబ్బేరు పట్టణంలో బాలల దినోత్సవం సందర్భంగా గురువా రం మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీ పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంవిఐ వాసుదేవరావు పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవాలని అన్నారు.అలాగే పాఠశాలకు వచ్చేటప్పుడు విద్యార్థులు తప్పకుండా తగు చర్యలు తీసుకోవాలని మైనర్లు వాహనాల నడపకుండా బస్సుల్లో వచ్చి వెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కరుణ శ్రీ,వైస్ ఛైర్మన్ కర్రెస్వామి, పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య, పిటి కమలాకర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి సన్మానం

నారాయణపేట టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త : రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విఠలాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శిరీష ఎంపికైనట్లు పాఠశాల పిడి వేణుగోపాల్ తెలిపారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఈనెల 13న ధన్వాడ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి పాలమూరు జిల్లా అండర్ 14 బాలికల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక ఎంపికైనట్లు పేర్కొన్నారు.ఈనెల16న మెదక్‌జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి అండర్14 విభాగంలో పాల్గొన్న ట్లు తెలిపారు.ఎంపికైన విద్యార్థినిని పాఠశాలప్రధానోపాధ్యాయులు ఆశన్న,గ్రామస్తులు, ఉపాధ్యా యబృందం అభినందించి సన్మానించారు.ఈ సందర్భంగా హెచ్ఎం పిడి వేణుగోపాల్ మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతంలో రాష్ట్రస్థాయి క్రీడలకు శిరీష ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను కనబరిచి ఉత్తమ క్రీడాకారిణిగా గెలుపొందాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు .

నేటి బాలలే రేపటి తరానికి మార్గదర్శకులు

జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని

నారాయణపేట టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త : నేటిబాలలే రాబోవుకాలంలో దేశానికి ఉపయో గపడే మార్గ దర్శకులని దేశ సంస్క్ృతి సాంప్రదాయలను నలు దిశలో చాటాలని ముఖ్యంగా తల్లిదండ్రులతోపాటు సమాజంలో పెద్ద వారిని గౌరవించాలని బాలకేంద్ర కన్వీనర్ జిల్లా విధ్యాశా ఖాధికారి అబ్దుల్ గని అన్నారు. గురువారం బాలకేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు 3రోజుల పాటు నిర్వహించిన నృత్యం, పాటలు,చిత్రాలేఖనం, పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం చిన్నారుల చేత కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ గీతవిశ్వనాథ్,జనరల్ ఫిజిషియన్ గందె కార్తీక్, ప్రధానోపాధ్యాయులు కె. నారాయణ, బాలకేంద్ర సిబ్బంది మహి పాల్ రెడ్డి, సంగ నర్సింహులు, వసంత్ లక్ష్మణ్, రామ కృష్ణ,కళ్యాణి, చంద్రశేఖర్ తో బాటు తదితరులు ఉన్నారు.

ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ

వంగూరు, నవంబరు 14 ప్రభాతవార్త: చారకొండ మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు సీబీఎం ట్రస్టు చైర్మన్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధ ఆధ్వర్యంలో మైక్‌సెట్‌ను బహుకరించారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో యూత్ కాంగ్రెస్ నాయకులు నాయిని జైపాల్ సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో అందించారు. సిబిఎం ట్రస్టు ద్వారా అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఒక సంకల్పంతో ముందుకొచ్చి ఎన్నో క్యాంపులు, సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనిషిగా డాక్టర్ అనురాధ పేరొందుతున్నారు. తిమ్మాయపల్లి ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్ ను ప్రధానం చేసిన డాక్టర్ అనురాధ సిబిఎం ట్రస్టుకు పాఠశాల సిబ్బంది విద్యార్థులు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు జైపాల్ ,శ్రీపతి రావు,నాగార్జున, వెంకటేష్‌తో పాటు స్థానిక నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా బాలల దినోత్సవం

ఠాగూర్ మెమోరియల్ స్కూల్‌లో..

నెహ్రూ కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

నెహ్రూ జయంతివేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

కారుకొండ ప్రభుత్వ పాఠశాలలో

పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

భూత్పూర్,నవంబరు 14,ప్రభాతవార్త : భారత తొలి ప్రధాని స్వర్గీ య పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా గురువారం భూత్పూర్ మండల,పట్టణ ప్రాంతాల్లోని పలు పాఠశా లల్లో బాలబాలికలు,ఉపాధ్యాయులు బాలదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు నెహ్రూ వేషధారణలతో పలువురిని ఆకర్శించారు.భూత్పూర్ పట్టణంలోని ఠాగూర్ మెమోరి యల్ స్కూల్,ప్రభుత్వ జెడ్పీఉన్నత పాఠశాల,న్యూ ఎరా హైస్కూ ల్,సాహితీ కాన్సెప్ట్ స్కూల్,అమిస్తాపూర్‌లోని దయానంద విద్యా మందిర్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వ హించారు.ఠాగూర్,సాహితీ,జెడ్పీ హై స్కూల్, న్యూ ఎరా లలో నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు.ఈ సందర్భంగా చిన్నారులు నెహ్రూ చిత్రపటాలముందు గులాబీ ల నుంచి తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ చాచాజీకి ఘన నివాళుల ర్పించారు.చాచా నెహ్రూ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఠాగూర్ మెమోరియల్ స్కూల్‌లో కరస్పాండెంట్ గొడుగు వెంకట య్య,ప్రిన్సిపాల్ కాడ్లూర్ చాముండేశ్వరి ఇతర ఉపాధ్యాయు లు చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు సమర్పించగా,చిన్నారులు నెహ్రూ చిత్రపటం ముందు గులాబీలు ఉంచి నివాళులర్పిం చారు. సాహితీ కాన్సెప్ట్ స్కూల్‌లో కరస్పాండెంట్ సత్యనారాయణ(సత్యం) ఇతర ఉపాధ్యాయులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. పాఠశాల చిన్నారులు వివిధ వేషధారణలతో పలువురిని ఆకర్శించా రు.జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్స వానికి పీహెచ్‌సీ సీహెచ్ఓ అయూబ్‌ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరై నెహ్రూ జాతికి చేసిన సేవల్ని వివరించి కొనియాడారు.పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు నెహ్రూ సేవల్ని వివరించారు.

ఉప్పునుంతల, నవంబర్ 14 ప్రభాతవార్త: భారత మొదటి ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. స్థానిక శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేర కు గురువారం అచ్చంపేట పట్టణంలోని పాత బస్టాండ్ లో గల నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలకు విస్తరించేలా అనేక కార్యక్రమాలను రూపొందించిన జవహర్ లాల్ నెహ్రూ మార్గదర్శకు డన్నారు.ఈకార్యక్రమంలో అచ్చంపేట పాలశీతలీకరణ చైర్మన్ నర్స య్యయాదవ్ ,మాజీ సింగిల్ విండో చైర్మన్ వెన్ను శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రామనాథం, కటకం రఘు రాం,ఐ ఎన్ టి సి అధ్య క్షులు మహబూబ్ అలీ,మాజీ ఎంపీటీసీ రాములు, మున్సిపల్ కౌన్సిలర్లు సుంకరి బాలరాజు, శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ పిల్లి హరిచంద్ర, సుశీల, ముత్యాలు, లాలు యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ యాదవ్, నాయకులు ఖదీర్,కొండురు చంద్రశే ఖర్,రాణా ప్రతాప్ ,సాదిక్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్, నవంబర్ 14 (ప్రభాత వార్త): భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 125 వ జయంతి వేడుకలను గురువారం మక్తల్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ గంజ్ ఆవరణలో గల నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ అభ్యున్నతి కోసం నెహ్రూ అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఆయన జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషం అన్నారు. అనంతరం బాలలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రవికుమార్, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, నాయకులు బి.చంద్రకాంత్ గౌడ్, గొల్లపల్లి నారాయణ, వల్లంపల్లి లక్ష్మణ్,కట్ట వెంకటేష్, కున్సీ నాగేందర్, శంషుద్దీన్, వాకిటి శ్యామ్, వాకిటిఆంజనేయులు,బోయనరసింహ,ప్రవీణ్, లక్ష్మన్న, ఫయాజ్, కల్లూరి గోవర్ధన్,అసముద్దీన్,సాదిక్,పూజశివ, కర్రెమ్ హనుమంతు, అంజప్ప, బహదూర్, పెద్దింటి మల్లేష్, వాకిటి వెంకటేష్, మిస్కిన్ నాగరాజ్, రాము, నర్సింలు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ టౌన్ నవంబర్ 14ప్రభాత వార్త: శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భారత మొదటి ప్రధాని స్వర్గీయ నెహ్రు 125వ జయంతి వేడుకలు నిర్వహించబడ్డాయి. స్థానికంగా నెహ్రూ గంజ్ ఆవరణలోని నెహ్రూ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పిస్తూ దేశానికి చేసిన సేవలను ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్మరించుకోవడం జరిగింది, స్వతంత్ర పోరాట యోధుడు, పండిత్‌జి గా పేరుపొందిన ఈయన స్వయాన రచయిత, కవి, చరిత్రకారుడు స్వాతంత్ర భారత దేశ స్వాతంత్రంలో కీలక పాత్ర పోషించిన నాయకుడు , భారత ప్రధాన మంత్రిగా దేశానికి ఎనలేని సేవలను చేయడం జరిగింది, ఆర్థిక, విద్య వైద్యం, సమానత్వం, శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం కోసం పలు సంస్కరణలను చేపట్టడం జరిగింది, నెహ్రూకు చిన్న పిల్లలన్న చాలా ఇష్టం ఆయన జయంతి రోజు బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బి.చంద్రకాంత్ గౌడ్, గొల్లపల్లి నారాయణ, బి.గణేష్ కుమార్, వల్లంపల్లి లక్ష్మణ్ , కట్ట వెంకటేష్, కున్సీ నాగేందర్, వాకిటి శ్యామ్, వాకిటి హనుమంతు, ఏ. రవికుమార్, వాకిటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి నవంబరు 14 ప్రభాతవార్త: దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మం డలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆటపాటల్లో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు ప్రశంసా పత్రాలు బహుమతులు అందించారు. చిన్నారుల సాంస్క్ృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

వెల్దండ, నవంబరు 14 ప్రభాతవార్త: వెల్దండ మండలం గుండాల గ్రామంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క సాంస్క్ృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రదీప్‌కుమార్, ఉపాధ్యాయులు సుమన్, భాస్కర్, రీనా, అనిల్, రాహుల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పెబ్బేర్ నవంబరు 14 ప్రభాతవార్త : పెబ్బేరు పట్టణ కేంద్రంలో గల మాంటిస్సోరి ప్లే వే స్కూల్ లో భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డి.రాజేందర్ గౌడ్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాల విద్యార్థుల కు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

మాగనూరు,నవంబర్ 14 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీ ప్రతిభ విద్యానికేతన్ పాఠశాలలో భాలాల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహేశ్వరి మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు, రచయిత, రాజనీతిజ్ఞుడు, చిన్నారి బాలబాలికను అమితంగా ప్రేమిం చే చాచా నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని చాచా నెహ్రూ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.విద్యార్థిని విద్యార్థుల కు సాంస్క్ృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి గెలు పొందిన బాలబాలికలకు పాఠశాల ప్రిన్సిపల్ మహేశ్వరి కరస్పాం డెంట్ మధుసూదన్ నర్సింలు ఏసు మల్లేష్ హనుమంతు లక్ష్మి, సంధ్య, స్వర్ణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

చిన్న చింతకుంట, నవంబర్ 14 ప్రభాతవార్త: మండలంలో లాల్‌కో ట, తిరుమలాపూర్ అల్లిపూర్ గ్రామాలలో గురువారం బాలల దినో త్సవంతో పాటు జవహర్ లాల్ నెహ్రూ జయంతి ని ఘనంగా జరుపుకున్నారు.లాల్ కోటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆట పోటీలతో పాటు క్విజ్ ,వ్యాసరచన, ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో గెలుపొందిన బాల బాలికలకు ఎంఈఓ మురళి కృష్ణ బహుమతులు అందజేశారు.బాల్యం ఎంతో విలువైనదని బాల్యంలో సన్మార్గంలో నడిచినప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ఎంఈఓ తెలిపారు. తిరుమలాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు మిఠాయి లు పంచి బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.అల్లిపూర్ గ్రామంలో విద్యార్థులు బాల కార్మికులు గా మార్చొద్దు, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలంటూ ప్లే కార్డ్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇటిక్యాల నవంబర్ 14 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్క్ృతిక కార్యక్రమాలు నిర్వహించగా విజేతలకు మెమొంటో ను పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశానికి మొదటి ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ పనిచేశారని గుర్తు చేశారు. నెహ్రూకు పిల్లలు అంటే చాలా ఇష్టమని బాలల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అందుకు ఆయన పుట్టినరోజు మనదేశంలో బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నమన్నారు. అదేవిధంగా జింకలపల్లి గ్రామంలో ని అంగన్ వాడి కేంద్రంలో టీచర్ రేణుక ఆధ్వర్యంలో చిన్నారులు జవహర్ లాల్ నెహ్రూ జయంతిని జరుపుకున్నారు. ఇదే సందర్భంగా చిన్నారులతో పలు సాంస్క్ృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు చిన్నారులు చాచా నెహ్రూ వేషధారణ వేసి అందరిని ఆకట్టుకున్నారు.

బాలల దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ

ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాలలో

కలెక్టర్‌పై దాడిలో బిఆర్ఎస్ నాయకుల హస్తం

- దాడులను ప్రోత్సహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ.. - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పండిత్ రావు

వంగూరు, నవంబరు 14 ప్రభాతవార్త:వికారాబాద్ జిల్లా లగాచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీల ఏర్పాటు కొరకు వికారాబాద్ జిల్లాలో భూసేకరణపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్‌జైన్, ఇతర అధికారులపై గ్రామ టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు దాడి చేయడం రాజకీయ కుట్రనేనని వంగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పండిత్ రావు అన్నారు. గురువారం వంగూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులతో ప్రజల అభిప్రాయాలను వారికి జరుగుతున్న అన్యాయాలను తెలుపాల్సిన అవకాశం ఉన్నప్పటికీ కొంత మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలను ఉసిగొల్పి జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ మరియు ఉన్నతాధికారులపై దాడులకు ప్రేరేపించడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. ఇటువంటి దాడులకు ప్రేరేపించే టిఆర్ఎస్ పార్టీ నాయకులను గుర్తించి వారికి కఠినమైన శిక్ష విధించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల యొక్క అభ్యంతరాలను తెలుపుకునే హక్కు స్వేచ్ఛ ఉంటుంది వాటిని పరిష్కరించే దానికి జిల్లా యంత్రాంగంమంతా అక్కడ ఉన్నప్పటికీ కూడా ఇటువంటి దాడులకు చేయడం సిగ్గుచేటుకరమని, దాడులకు పాల్పడిన టిఆర్ఎస్ పార్టీ నాయకులను, మాజీ ప్రజాప్రతినిధులను, టిఆర్ఎస్ పార్టీ నాయకులకు గుర్తించి వారి పైన కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ ఎంపిటిసి రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గఫూర్, సీనియర్ నాయకులు యాదగిరిరావు, నాయకులు జనార్ధన్, దశరథం, సత్యం, సురేష్ తదితరులు పాల్గొ

తాలులేని ధాన్యాన్ని కేంద్రాలకు తేవాలి

- 48గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ - జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్

జడ్చర్ల, నవంబరు 14, ప్రభాతవార్త రైతులు తమ ధాన్యాన్ని తప్పనిసరిగా తూర్పు ఆరబెట్టి తాలు లేని ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్ సూచించారు. గురువారం మిడ్జిల్ మండలంలో మున్ననూర్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులుతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోసం సన్న రకాలకుగాను క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నదని, కావున రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల ధాన్యం మిల్లుకు వెళ్లిన 48 గంటల్లోనే క్వింటాకు రూ.2320 రైతుల ఖాతాలలో పడుతున్నాయన్నారు. తర్వాత ఒక్క రోజులోనే రూ.500 బోనస్ కూడా రైతుల ఖాతాల్లో పడుతున్నాయని చెప్పారు. రానున్న 2 రోజులో వర్ష సూచన ఉంది కావున రైతులు తమ ధాన్యాన్ని టార్పాలిన్ కవర్స్ తో కప్పి జాగ్రత్త చేసుకోవాలని అన్నారు.కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి సిద్ధార్థ వ్యవసాయవిస్తరణ అధికారి అశ్ర ఫాతిమా, కేంద్రం ఇన్చార్జి సొసైటీ శేఖర్ నాయకులు మల్లికార్జునరెడ్డి, రైతులు వెంకటయ్య, బండారు రవి, జోగు చెన్నయ్య పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం పరిశీలించిన తహసీల్దార్

కృష్ణ,నవంబరు 14 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని క్షిరాలింగేశ్వర దేవాలయంలో ఆవరణలో ఏర్పాటుచేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం మండల తహసిల్దార్ దయాకర్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. సంబంధిత నిర్వాహకులను కేంద్రం ఏ విధంగా నడుస్తుంది అని తెలుసుకున్నారు. ధాన్యము కుప్పలు తేమశాతం వచ్చిన వెంటనే ప్రభుత్వం సూచించిన రైస్ మిల్లకు తరలించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని. కాంట చేసిన ధాన్యము బస్తాలను స్వయంగా పరిశీలించారు. తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగవంతంగా కొనుగోలు చెయ్యాలని, గన్ని బ్యాగుల కొరత లేకుండా చూసుకోవాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఐకెపి సభ్యులు, నిర్వాహకులు ఉన్నారు.

యంగ్ లీడర్ అవార్డు అందుకున్న దుర్గష్టపతి

వనపర్తి క్రైమ్ నవంబరు 14 ప్రభాతవార్త : ప్తట్టణానికి చెందిన న్యాయవాది దుర్గష్టపతి ఢిల్లీలో గురువారం యంగ్ లీడర్ అవార్డు అందుకున్నారు.దుర్గష్టపతి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి సైబర్ లా పట్టభద్రుడై ప్రముఖ పొలిటికల్ కన్సల్టెంట్ గా, రాజకీయ నాయకులకు సలహాదారుగా, మహిళ శిశు సంక్షేమ కార్యక్రమాలకు సేవలు అందిస్తూ సమాజ శ్రేయస్సుకు చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి విశ్వకర్మ సెంటర్ సంస్థ లీడర్ అవార్డును అందజేసినట్లు అతను తెలిపారు. ఈ అవార్డును ఢిల్లీలో గురువారం ఎంపీలు ఈటల రాజేందర్, మల్లు రవి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ జాతీయ ఓబిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ,నేషనల్ స్వర్ణకార సమితి ప్రెసిడెంట్ రాజ్ పుత్, పలువురు విశ్వకర్మ ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందజేసినట్లు తెలిపారు. ప్రధానంగా ఈ అవార్డులు సామాజిక రాజకీయ విద్య ఆర్థిక వైద్య వృత్తిపరమైన రంగాలు విశిష్ట ప్రతిభ కనబరిచిన వారికి అందజేస్తారని దుర్ఘష్టపతి తెలిపారు.

కొనసాగుతున్న సర్వే వంగూరు

వంగూరు, నవంబరు 14 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వివరాలను తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే వంగూరు మండలంలో కోనసాగుతుంది. గురువారం మండలంలోని వెలుమలపల్లి గ్రామంలో నిర్వహించిన సర్వేను తహశీల్దార్ మురళీమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలు తమ ధ్రువపత్రాలను ఆధికారులకు అందించి మీ జాబితాను నమోదు చేయించుకోవాలని సూచించారు.ప్రజలు అధికారులకు సహకరిస్తే తమ జాబితాను పూర్తి స్థాయిలో సేకరించడానికి వీలు పడుతుంది అని అన్నారు. ఆయన నాయబ్ తహసీల్దారు వెంకటరమణ, గిర్దావరు సుధా,పంచాయతీ సెక్రెటరీ అంజలిలు పాల్గొన్నారు.

ఘనంగా సహకార సంఘం వారోత్సవాలు

కల్వకుర్తి,నవంబరు14 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఘనంగా 71వ సహకార సంఘాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ సంధర్భంగా 7రంగుల జెండాను పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10గంటలకు సహకార సంఘాలలో పరిశ్రమల అభివృద్ధి, పెట్టు బడులు సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలపై రాష్ట్ర సహకార సంఘ అధికారులతో సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్యామ్, డైరెక్టర్లు పుల్లారెడ్డి, రాము నాయక్, వెంకటయ్య, ఫరీద్, సిఈఓ వెంకట్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు

కల్వకుర్తి, నవంబరు 14 ప్రభాతవార్త: క్లాస్మేట్ క్లబ్ కల్వకుర్తి డివిజన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్చాల గ్రామంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించామని డివిజన్ అధ్యక్షుడు రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల నుండి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు వివిధ మండలాల నుండి దాదాపు 120 మంది విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్నారు. చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు క్లాస్మెట్ క్లబ్ డివిజన్ అధ్యక్షులు రాజేందర్, జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసింహరావులు పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. బహుమతుల దాత పోరెడ్డి రాజేందర్, క్లాస్మేట్ క్లబ్ డివిజన్ అధ్యక్షుడు, అదేవిధంగా ఆవోప హైదరాబాద్ వారు పాల్గొని విద్యార్థులకు 100 డిక్షనరీలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్యామలాదేవి, రఘురామ్, మహేష్, చంద్రశేఖర్, వెంకట్, మన్సూర్, గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

కల్వకుర్తి, నవంబరు 14 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని, మండల పరిధిలోని మార్చాల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ సీతారామరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం పూర్తిగా ఆరబెట్టి, శుభ్రం చేసి తేమ శాతం తక్కువగా ఉండే విధంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని సూచించారు. ఆదే విధంగా ప్యాడి క్లీనర్ మిషన్ ద్వారా ధాన్యం శుభ్రం చేసుకోవాలి అని అన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కేంద్రాల వద్ద ఉన్న నిర్వాహకులు చూడాలని అన్నారు. మార్చాల కోనుగోలు కేంద్రం వద్ద రైతులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. కవర్ లేవు అని, వాళ్ళు ఎదుర్కొంటున్న కొన్ని అంశాలను ఆయన దృష్టికి తెచ్చారు. దానికి అయన సానుకూలంగా స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయన వెంట ఆర్డీవో శీను, తహశీల్దార్ ఇబ్రాహీం తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

స్కూల్ గేమ్స్ అండర్ 14 తెలంగాణ రాష్ట్రస్థాయి

వాలీబాల్ బాలుర అబ్జర్వర్ గా బి. సాయినాథ్ ఎంపిక

నారాయణపేట టౌన్, నవంబరు 14 ప్రభాతవార్త : స్కూల్ గేమ్స్ అండర్14 తెలంగాణ రాష్ట్ర స్థాయివాలీబాల్ బాలురవాలీబాల్ అబ్జర్వర్ గా బి.సాయినాథ్ ఎంపికయ్యారు. ఈనెల17 నుండి19 వరకు చేగుంట మెదక్ జిల్లాలో జరిగే స్కూల్ గేమ్స్ అండర్ 14 వాలీబాల్ తెలంగాణ రాష్ట్ర స్థాయి గవర్నమెంటుకు అబ్జర్వర్‌గా బి సాయినాథ్ ఎస్ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊట్కూర్ ఎంపిక కావడం పట్ల జిల్లా వ్యాయామ ఉపాధ్యాయసంఘం అధ్యక్ష,కార్యదర్శులు చెన్నారంవెంకటప్ప,బాలరాజ్, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు, యువకులు, క్రీడాభిమానులు అభినందనలు తెలియజేశారు.

జోరుగా కొనసాగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు

నారాయణపేట టౌన్, నవంబరు 14 ప్రభాతవార్త : నారాయణపేట మండలం ఆంత్వార్ గ్రామంలో గురువారం బిజెపి ఆన్లైన్ సభ్యత్వ కార్యక్రమం మండల అధ్యక్షులు సాయిబన్న ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మరక్షణ,దేశ హితం కోసం బిజెపి లో చేరి ప్రధాని నరేంద్ర మోడీ కి బాసటగా నిలువలని కోరారు. దేశ అభివృద్ధి బిజెపికే సాధ్యమని అన్నారు. ఆనమ్మకంతోనే మూడోసారి కేంద్రంలో ప్రజలు బిజెపికి అధికారం కల్పించారని అన్నారు. రాష్ట్రంలోనూ బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ కోసం బిజెపి సభ్యత్వం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకుడు రామకృష్ణ,విమర్శించారు.ఒక పార్లమెంట్ సభ్యురాలిగా ఎంపి.డికె.అరుణ లగచర్ల గ్రామంలో పర్యటించడానికి వెళుతుంటే ఎంపి అని చూడకుండా అక్రమంగా అరెస్ట్ చేసి రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగం,ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని అన్నారు. ఎంపి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామకృష్ణ , బీజేవైఎం మండల అధ్యక్షులు కార్తీక్, మండల సీనియర్ నాయకులు ఏ. భాస్కర్ గౌడ్, గ్రామ కమిటీ నాయకులు శివశంకర్ గౌడ్ హోటలు,శీను పెద్ద నరసింహ, రెడ్డప్ప,బాబు, భాను, కార్యకర్తలు పాల్గొన్నారు .

బాల్యాన్ని ఆనందంగా గడుపుతూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 14 ప్రభాతవార్త: దేశంలో బాలలకు పలు హక్కులు ఉన్నాయని, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు అన్నారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ఆవరణలో జిల్లా పరిషత్ బాలికల, మరియు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో న్యాయ సేవా సదన్ ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబరును సంప్రదించి ఉచిత న్యాయ సేవలను పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు తెలిపారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లాలో తాము పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సులు, న్యాయ సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు ఏమైనా వివాదాలు ఉంటే వారి సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని ఆయన తెలిపారు. బాలబాలికలకు యుక్తవయసు వచ్చేంతవరకు వారికి హక్కులు, భద్రత, రక్షణ, చదువు, పౌష్టికాహారం, విజ్ఞానాన్ని అందించడాన్ని ప్రభుత్వంతో పాటు

విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేస్తున్న జిల్లా న్యాయమూర్తి రమేష్‌బాబు

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు బాధ్యతను సమర్థవంతంగా అమలుచేయడం ద్వారా బాలలహక్కుల పరిరక్షణకు తోడ్పడుతోందని ఆయన చెప్పారు. విద్యార్థులు బాల్యాన్ని ఆనందంగా గడుపుతూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఏ విద్యార్థి పై కూడా తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమానమైన విద్యను అందించాలని జిల్లా జడ్జి కోరారు. సీనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ సవిత మాట్లాడుతూ.. బాలలు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి బాల్యం అత్యంత కీలకమని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ సమయాన్ని వృధా చేయకుండా విద్యపై దృష్టి ఉంచాలని సూచించారు. డిఇఓ గోవిందరాజులు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలకు, బానిసలు కాకుండా భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులకి సందర్భంగా జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వ్యాసరచన, చిత్రలేఖనం, వంటి పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు జిల్లా న్యాయమూర్తి రాజేష్‌బాబు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సబిత, డీఈవో గోవిందరాజులు, న్యాయవాదులు తదితరులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్లీడర్ బ్రహ్మేశ్వర రావు, ఉచిత న్యాయ సలహా న్యాయవాది మధుసూదన్‌రావు, నాగర్ కర్నూల్ సీఐ కనకయ్య గౌడ్, మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, బార్ అసోసియేషన్ కార్యదర్శి పర్వత్ రెడ్డి, న్యాయవాదులు శ్యాం సుందర్రావు, రామచందర్, సత్యనారాయణ, ఖాజా రెండు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో ఘనంగా బాలల దినోత్సవం

కొత్తకోట నవంబరు 14 ప్రభాతవార్త :జాతీయ బాలల దినోత్సవం మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి, 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా కొత్తకోట పట్టణ శాఖ గ్రంథాలయంలో గురువారం బాల బాలికలతో కలిసి బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతికి నిజమైన సంపద బాలలే కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ప్రభుత్వాలను కోరారు. నేటి బాలలే రేపటి పౌరుల కంటే నేటి బాలలే రేపటి మేధావులు కాగలరు కావు నబావి భారత పౌరులను విద్యావంతులుగా ప్రయోజకులుగా తీర్చిదిద్దవలసిన అవసరం సమాజంలో ఉన్న మన అందరిపై ఉంది నేటి పోటీ ప్రపంచంలో పిల్లలపై ఒత్తిడి, వేధింపులు, దౌర్జన్యాలు, నిర్లక్ష్యం, అక్రమ రవాణా, వెట్టి చాకిరి లాంటివి ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. పల్లెలో ఉండే బాలలను చూస్తే బాదేస్తున్నది పల్లెలో పంట పొలాల్లో పత్తి ఏరడం కోసం విద్యార్థులు రెండు నెలలు బడికి పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు ప్రశ్నించే తత్వం పెంపొందించే విద్యను అందించాలని వారి హక్కుల పట్ల ప్రభుత్వం, పౌర సమాజం ప్రచారం చేస్తే అప్పుడే బాలుల సర్వతో ముఖాభివృద్ధికి బాటలు పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అటెండర్ తాజుద్దీన్, సంధ వెంకటేష్, కృష్ణంరాజు, టీచర్ రేవతి, ఎండి హైమద్, బాలరాజ్, అచమ్ తదితరులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవం జరుపుకుంటున్న నాయకులు

కేపిఎస్ ఘనంగా బాలల దినోత్సవం.. కొత్తకోట పట్టణ కేంద్రంలోని కొత్తకోట ఈ పీపుల్స్ స్కూల్ లో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నృత్య, కూచిపూడి, క్లాసికల్, వివిధ విభాగల్లో డాన్స్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ డాన్స్ ప్రదర్శనలో విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. ముందుగా జ్యోతిప్రజ్వాలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పండెంట్ ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ కృష్ణవేణి, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

మాగనూరు,నవంబర్ 14 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్ఐ అశోక్ బాబు తెలిపారు. మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సాయంత్రం ప్రధాన రహదారిపై ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని ఎస్ఐ గారు హెచ్చరించారు. అలాగే కారు అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ గారు తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడరాదు. రేస్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఎస్ఐ కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

మహిళా ఎంపీని అడ్డుకోవడం అప్రజాస్వామికం

కలెక్టర్‌ను కలవడానికి ఎంపీ డీకే అరుణ గారు వెళ్తే తప్పేంటి : బిజెపి మహిళా మోర్చా మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి డిమాండ్

మహబూబ్‌నగర్, నవంబరు 14, ప్రభాతవార్త : కొడంగల్ నియోజకవర్గం లగచర్ల ఘటనపై రైతులను కలిసేందుకు వెళుతున్న ఎంపీ డీకే అరుణను పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామికం అని బిజెపి మహిళా మోర్చా మహబూబ్నగర్ శాఖ జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి అన్నారు. ఒక మహిళ అని కూడా చూడకుండా ఎంపీని అడ్డుకోవడాన్ని సాహితీ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో నాలుగు గ్రామాలు, రెండు తాండాలకు సంబంధించిన పొలాలను ఫార్మా కంపెనీ పేరుతో వందల ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కోవడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ఇదే విషయంపై రైతులకు అండగా నిలిచి వారి సమస్యలు తెలుసుకునేందుకు, కలెక్టర్ ను కలిసేందుకు వెళ్తున్న ఎంపీ అరుణమ్మకు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అవే సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతిరెడ్డి పర్యటనకు వెళ్తే పోలీసులు రెడ్ కార్పెట్ పరుస్తున్నారని ఇడెక్కడి న్యాయమని ప్రశ్నించారు. సీఎం సొంత నియోజకవర్గంలో రైతుల మీద అన్యాయంగా కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. ఎంపీగా తన సొంత నియోజకవర్గంలో పర్యటించే హక్కు కూడా డీకే అరుణమ్మకు లేదా అని ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు. కలెక్టర్ ను కలిసేందుకు అనుమతి తీసుకొని వెళ్తున్న ఎంపీ డీకే అరుణమ్మ ను అడ్డుకొని లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం అవుతుందని చెప్పడం దౌర్జన్యం అని ఖండించారు. కలెక్టర్ ను కలిసేందుకు వెళ్తున్న ఎంపీ అరుణమ్మను మన్నెగూడ, జనగాం వద్ద అడ్డుకున్న పోలీసులు వెంటనే క్షమాపణ చెప్పాలని మహిళా మోర్చా డిమాండ్ చేస్తుందన్నారు.

పీయూను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం

సొంత జిల్లాకు రావడం అదృష్టంగా భావిస్తున్న పీయూ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ చెన్నప్ప

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 14 ప్రభాతవార్త : అందరి సహాయ సహకారాలతో పాలమూరు యూనివర్సిటీని అత్యుత్తమ యూనివర్సిటీగా నిలపడానికి ప్రయత్నం చేస్తానని, ఉపకులపతి సూచనల మేరకు బోధన, బోధనేతర ఉద్యోగుల సమన్వయంతో యూనివర్సిటీ నీ అగ్ర భాగాన నిలుపుతామని పాలమూరు విశ్వవిద్యాలయ రిజిస్టర్ చెన్నప్ప అన్నారు.పాలమూరు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ చెన్నప్ప గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఓయూలో వాణిజ్య శాస్త్ర విభాగంలో సీనియర్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న చెన్నయ్య ను పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్, ఓఎస్డి టు వీసీ మధుసూదన్ రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజకుమార్, రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కుమారస్వామి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. చెన్నప్ప స్వగ్రామం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కాట్రేవుపల్లి. ఆయన తల్లిదండ్రులు లింగమ్మ కురుమన్న వ్యవసాయదారులు. విద్యాభ్యాసము మొత్తము ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ బాయ్స్ జూనియర్ కాలేజ్ మహబూబ్నగర్ లో, డిగ్రీ, పీజీ ఎంఫీల్, పీహెచ్డీ ఉస్మానియా యూనివర్సిటీ లో పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వాణిజ్యశాస్త్ర విభాగంలో 33 ఏళ్లుగా బోధన, పరిశోధన పరిపాలనాభం గడించారు. గతం లో డీన్ గా,ప్రిన్సిపాల్ గా, విభాగాధిపతి గా, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా, చీఫ్ వార్డెన్ గా ఎన్నో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రొఫెసర్ చెన్నప్ప మాట్లాడుతూ, రిజిస్ట్రార్ గా నియమించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సొంత జిల్లాకు సేవ చేసుకునే అదృష్టంగా భావిస్తున్నన్నన్నారు. రిజిస్ట్రార్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ చెన్నప్పను అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

విసి శ్రీనివాస్ సమక్షంలో బాధ్యతలు స్వీకరిస్తున్న రిజిస్ట్రార్ చెన్నప్ప

ఘనంగా బాలల దినోత్సవం..

జడ్చర్ల, నవంబర్ 14, ప్రభాతవార్త: జడ్చర్ల పట్టణంలోని గురువారం సంస్కార భారతి ఆధ్వర్యంలో అనురాగిణి నిలయంలో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవం నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ మాట్లాడుతూ నెహ్రూకు పిల్లలు అంటే చాలా ఇష్టం అని, విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకోవాలన్నారు. చిత్రలేఖనంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు రాధాకృష్ణ బహుమతి, ప్రశంసా పత్రం అందజేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఉదయ్ మెమోరియల్ **పాఠశాలలో..** జడ్చర్లలోని ఉదయ్ మెమోరియల్ పాఠశాలలో విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అదేవిధంగా